# బీఆర్ఎస్‌కు ఓటు.. అభివృద్ధికి చోటు

ఖమ్మం, నవంబర్ 20: బీఆర్ఎస్‌కు ఓటు వేసి అభివృద్ధికి సహకరించాలని ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి అజయ్‌కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖమ్మం నగరంలో ఉదయం 7వ డివిజన్, సాయంత్రం 22, 38వ డివిజన్ నందు అజయ్ కుమార్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అజయ్ మాట్లాడుతూ.. తుమ్మల 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎవరిని ఎదగనివ్వకపోగా వెన్నుపోటు పొడిచిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. నాకు వచ్చిన ప్రతి అవకాశాన్ని ఖమ్మం అభివృద్ధి కోసమే వినియోగించానని, ఇక ముందు ఇదే తరహాలో మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని పువ్వాడ అన్నారు. ప్రజలు ఆలోచన చేసి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నానని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పల్లా రోజ్‌లీనా, షకీనా, పాల్వంచ కృష్ణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


నమూనా బ్యాలెట్ చూపిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ


రోడ్ షోలో మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

### ఇంటింటి ప్రచారంలో పువ్వాడ అజయ్‌కు ఘన స్వాగతం

**మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

ఖమ్మం, నవంబర్ 20: నగరంలోని 53వ డివిజన్‌లో ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య, డివిజన్ నాయకులు కార్యకర్తలతో కలిసి సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. డివిజన్ ప్రజలు అజయ్‌కుమార్‌పై ఉన్న అభిమానంతో ఇంటింటికీ మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. ప్రతి ఇంట్లో మాకు కల్యాణలక్ష్మి వచ్చింది సార్.. షాదీ ముభారక్.. మాకు పెన్షన్ వస్తుంది అయ్యా.. మాకు బీసీ రుణం వచ్చింది సార్.. కేసీఆర్ కిట్ ఇచ్చారు అంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. డివిజన్‌లో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించి ఇంటింటికీ తాగునీరు అందిస్తున్నామని, ఇంకా మరింత అభివృద్ధి చేసేందుకు మరోసారి అవకాశం కల్పించాలని కోరారు. మూడు బ్యాలెట్ బాక్స్ లు ఉన్నాయని, మొదటి బ్యాలెట్‌లో మొదటి గుర్తు అయిన మన కారు గుర్తుపై తమ ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీడబ్ల్యూసీ చైర్మన్ రమాదేవి పాల్గొన్నారు.

## పదికి పది స్థానాలు బీఆర్ఎస్ గెలబోతున్నది

### బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మానవతారాయ్

ఖమ్మం, నవంబర్ 20: ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కాంగ్రెస్ అభ్యర్థులు అందరినీ ఓడిస్తామని.. డబ్బు అహంకారంతో అసెంబ్లీ గేటు దాటనివ్వమని అన్నట్లు కాదు.. పదికి పది సీట్లు బీఆర్ఎస్ గెలుచుకుంటుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మానవతారాయ్ అన్నారు. సోమవారం ఖమ్మంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం తెలంగాణ భవన్‌లో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ పేద ప్రజలకు సంక్షేమ పథకాకలను అందించారని, అభివృద్ధి, సంక్షేమం రెండు కండ్లు లాగా కేసీఆర్ పాలన అందిచారని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వారిని కాదని, డబ్బులు ఉన్న వారికే టికెట్లు ఇచ్చారని, ప్రజల్లో బలం ఉన్న వారికి టికెట్లు ఇవ్వకుండా కాంగ్రెస్ మోసం చేసిందని విమర్శించారు. మరోసారి కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కాబోతున్నారని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ అభ్యర్థులు అందరూ గెలవబోతున్నారని అన్నారు. సమావేశంలో నాయకులు తొగరు భాస్కర్, దేవదానం, మాజీ ఎంపీటీసీ ఐ.కృష్ణ షేక్ బాబా, యాకూబ్, బచ్చు చిన్న వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## తెల్లం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు


బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

భద్రాచలం, నవంబర్ 20 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్, సీపీఐ నుంచి భారీసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు వచ్చి బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. ఆదివారం రాత్రి పలువురు నాయకులు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఎమ్మెల్సీ తాతా మధసూదన్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి తెల్లం వెంకట్రావు బీఆర్ఎస్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరుతున్న వారిని చూస్తుంటే ఈసారి భద్రాచలం నియోజకవర్గంలో గులాబీజెండా ఎగరడం ఖాయమనిపిస్తుందని, తన గెలుపు తథ్యమని తెల్లం ధీమా వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ అమలుచేస్తున్న అనేక సంక్షేమ పథకాలు రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ అందుతున్నాయని చెప్పారు. 18ఏళ్లు నిండిన ప్రతి ఆడబిడ్డకు సౌభాగ్యలక్ష్మి పేరుతో రూ.3 వేలు, రూ.400లకే గ్యాస్ సిలెండర్, ఆసరా పింఛన్లు రూ.5 వేలకు పెంపు, దివ్యాంగులకు రూ.6 వేలకు పెంపు పథకాలు సామాన్యుల జీవితాల్లో వెలుగులు నింపుతాయన్నారు. గత తొమ్మిదేన్నర ఏళ్లుగా భద్రాచలాన్ని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఏమేరకు అభివృద్ధి చేశారో ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, ఈ తొమ్మిదేన్నర ఏళ్లలో రాష్ట్రం ఎంతగా అభివృద్ధి చెందిందో ప్రజలకు తెలుసునన్నారు. ఒక డాక్టర్‌గా ఈ నియోజకవర్గంలోని ప్రజలకు సేవ చేసిన విషయం మీకందరికి తెలుసని, స్థానికుడైనా తనకు ఒక్కసారి అవకాశమిస్తే, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతానని చెప్పారు. కొంతమంది డబ్బు సంచులు పట్టుకొని నియోజకవర్గంలో తిరుగుతున్నారని వారికి తగిన బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు అరికెల్ల తిరుపతి రావు, కొండిశెట్టి కృష్ణమూర్తి, తాండ్ర వెంకట రమణారావు, బొలిశెట్టి రంగారావు, ఎండీ నవాబ్, రైతుబంధు సమితి అధ్యక్షుడు దారపునేని రాంబాబు, దుద్దుకూరి సాయిబాబా, చాట్ల రవికుమార్, చింతాడి రామకృష్ణ, రేపాక పూర్ణ, తాళ్లపల్లి రమేశ్‌గౌడ్, తాండ్ర నర్సింహారావు, రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్ పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన కలెక్టర్

సారపాక, నవంబర్ 20: హైకోర్టు న్యాయమూర్తి భీమపాక గణేష్ సోమవారం ఐటీసీ అతిథి గృహానికి వచ్చారు. ఆయనను కలెక్టర్ ప్రియాంక ఆల మర్యాదపూర్వకంగా కలిసి, మొక్క అందించారు. ''భద్రాచలం ఏజెన్సీ ప్రాంతానికి చెందిన మీరు గణేష్ హైకోర్టు న్యాయమూర్తిగా ఉండడం ఆనందదాయకం'' అని అన్నారు.



# ముక్కోటి ఏకాదశి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

భద్రాచలం, నవంబర్ 20 : భద్రాచలం సీతా రామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించే ముక్కోటి ఏకాదశి అధ్యయనోత్సవాలు డిసెంబర్ 13 నుంచి ప్రారంభంకానున్నాయి. దీనికి సంబంధించిన కరపత్రాలను కలెక్టర్ చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించారు. కలెక్టర్‌ను ఈవో రమాదేవి ముక్కోటి ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వానపత్రిక, ప్రసాదాలను అందజేసి శాలువాతో సత్కరించారు. ఆలయ ప్రధానార్చకుడు కలెక్టర్‌కు వేదాశీర్వచనం అందజేశారు. అనంతరం ఉత్సవాల పోస్టర్లను ఈవో, భద్రాచలం ఆర్డీవో మంగీలాల్, ఆర్డీవో రవీంద్రనాథ్‌తో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఈవో శ్రావణ్‌కుమార్, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.


ముక్కోటి ఏకాదశి అధ్యయనోత్సవాల పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ప్రియాంక అల

### భక్తులకు సకల ఏర్పాట్లు

భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ) : వైకుంఠ ఏకాదశి మహోత్సవాలకు వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా సకల ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు నిర్వహణపై అన్నిశాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిర్దేశించిన పనులను నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ఎలాంటి లోటుపాట్లు లేకుండా సకాలంలో పూర్తిచేయాలని ఆదేశించారు. భక్తుల ఎలాంటి ఫిర్యాదులు రాకుండా మన్ననలు పొందేవిధంగా ఏర్పాట్లు ఉండాలని సూచించారు. ఏర్పాట్ల పర్యవేక్షణ భద్రాచలం ఆర్డీవో, బందోబస్తు ఏర్పాట్లు పోలీస్‌శాఖ చేపట్టాలన్నారు. ఆలయ పరిసరాల్లో సీసీ టీవీలు ఏర్పాటు చేయాలని, భద్రాచలం, దుమ్ముగూడెం దేవాలయాలతోపాటు భద్రాచలం వంతెన, కరకట్టను విద్యుత్ దీపాలతో అలంకరించాలన్నారు. భక్తులు మహోత్సవాలు వీక్షణకు ఎల్ఈడీ స్క్రీన్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. హంసవాహనం తనిఖీ చేసి ధ్రువీకరణ నివేదిక సమర్పించాలని ఇరిగేషన్ ఈఈని ఆదేశించారు. హంసవాహనంలో పరిమితి సంఖ్యలో మాత్రమే అనుమతించాలని, భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా పటిష్ట బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేసి నివేదిక అందించాలని ఆహార తనిఖీ, పౌర సరఫరాలశాఖల అధికారులను ఆదేశించారు. పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణకు భద్రాచలం పట్టణాన్ని, పర్ణశాలను జోన్లుగాను విభజించి పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలన్నారు. భక్తులకు సురక్షిత మంచినీరు సరఫరా చేయాలన్నారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్‌రాజు, డీఆర్‌వో రవీంద్రనాథ్, దేవస్థానం ఈవో రమాదేవి, డీపీవో రమాకాంత్, డీసీవో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


సమావేశానికి హాజరైన జిల్లా అధికారులు

# కారు గుర్తుకు ఓటు వేసి వనమాను గెలిపించాలి

కొత్తగూడెం టౌన్, నవంబర్ 20 : ఈ నెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న వనమా వెంకటేశ్వరరావును కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వనమా మనుమరాలు డాక్టర్ వనమా అలేఖ్య అన్నారు. సోమవారం తెల్లవారుజామున కొత్తగూడెం ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో వాకర్స్‌ను కలుసుకొని ఓట్లు అభ్యర్థించారు. బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను వారికి వివరించారు. కొత్తగూడెం నుంచి వనమాను గెలిపించుకొని కేసీఆర్‌కు కానుకగా అందించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న వనమా మనుమరాలు అలేఖ్య

### వనమా గెలుపులో యువత ముఖ్యపాత్ర పోషించాలి

పాల్వంచ, నవంబర్ 20 : బీఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు గెలుపులో యువత ముఖ్యపాత్ర పోషించాలని వనమా మనుమరాలు డాక్టర్ వనమా అలేఖ్య అన్నారు. పాల్వంచ నటరాజ్ సెంటర్‌లో మెషిన్ వర్క్ కార్మికులతో బీఆర్ఎస్ అభ్యర్థి వనమాను గెలిపించాలని, కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు. రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆసరా పెన్షన్లు ఇస్తున్న సంక్షేమాల ప్రభుత్వానికి మద్దతు తెలపాలన్నారు. కార్యక్రమంలో బత్తుల మధుచంద్, మాట్లా గాయత్రి, ఖాజా మొయినుద్దీన్, జవహర్, సంగెం శివ, కంచర్ల రామారావు, కార్మికులు పాల్గొన్నారు.